విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5 శ్రీ సత్యసాయి
సోమవారం 23 జూన్ 2025

# ప్రజలే నా బలం, వారి సమస్యలే నా బాధ్యత మంత్రి సత్య కుమార్ యాదవ్

- సత్య స్పందనతో ప్రజల గుండెల్లోకి సత్య కుమార్.
- ప్రజా సమస్యల పరిష్కారానికి సత్య స్పందన వేదిక.
- ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సత్వర సహాయం.
- అండర్-15 క్రికెట్ జట్టులో ఎంపికైన గోపి చందనకు అభినందన.



ధర్మవరం, జూన్ 22 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ పార్టీ కార్యాలయంలో సత్య స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు నేరుగా మంత్రిని కలిసి తమ సమస్యలు, అభిప్రాయాలు, వినతులు మరియు అభ్యర్థనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కరించేందుకు సత్యకుమార్ అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజా సంక్షేమం, పారదర్శకత మరియు ప్రతిస్పందనాత్మక పరిపాలన పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న తపన ఈ కార్యక్రమంలో స్పష్టంగా ప్రతిఫలించింది. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని ఓపికగా విన్న మంత్రి, ప్రజల గోళ్లను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే ధృఢనిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు కుటుంబాలకు రూ. 2,45,000/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఇది ఎంతగానో ఉపశమనం కలిగించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల సంక్షేమానికి సిఎంఆర్ఎఫ్ ద్వారా అందిస్తున్న అండ ప్రభుత్వం తక్షణ స్పందనకు నిదర్శనం. ఇదే కార్యక్రమంలో, ధర్మవరం పట్టణానికి చెందిన జె. గోపి చందన రాయలసీమ జోన్ అండర్-15 క్రికెట్ జట్టుకు ఎంపికైన సందర్భంగా మంత్రి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె ప్రతిభ, కృషి, మరియు ఆటపట్ల ఉన్న నిబద్ధత ఈ విజయానికి దారి తీశాయని కొనియాడారు. క్రీడా రంగంలో యువత ఎదుగుదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. గోపి చందన భవిష్యత్ క్రీడా ప్రయాణానికి అవసరమైన సహాయాన్ని తక్షణమే అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మొత్తంగా రాష్ట్రంలో ప్రజలతో నేరుగా మాట్లాడే ఓ ప్రజా పాలనా దృక్పథానికి ప్రతిరూపంగా నిలిచింది. మంత్రి సత్య కుమార్ చురుకైన పాలన విధానం ప్రజలలో నమ్మకాన్ని కలిగించిందని హాజరైన వారు పేర్కొన్నారు

## తిరుపతిలో దళిత అధ్యాపకుడిని అవమానించిన వారిపై కేసు నమోదు చేయాలి



ఉరవకొండ, జూన్ 22 (అనంత ప్రభ)
తిరుపతి ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలో డైయిరీ టెక్నాలజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న దళితుడైన వి.రవి వర్మను అవమానించిన ప్రిన్సిపల్ ను విధులు నుంచి తొలగించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా కార్యదర్శి మరియు చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉరవకొండలో అయిన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలపై అరాచకాలు తారస్థాయికి చేరాయని తాజాగా.. ఓ సరస్వతీ పుత్రుడు సైతం సాక్షాత్తు చదువులమ్మ ఒడిలో ఈ దారుణానికి గురికావడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు.

అగ్రవర్ణ అహంకారంతో తోటి అధికారే ఈ నిర్వాకానికి పాల్పడడం క్షమించరాని నేరమన్నారు. ఆధ్యాత్మిక రాజధాని తిరుపతిలో వెలుగుచూసిన ఈ దారుణ ఘటన సమాజం సిగ్గుపడేలా ఉందన్నారు. రవివర్మ సెలవుపై వెళ్లి శనివారం విధులకు వచ్చారని తన ఛాంబర్లోకి వెళ్లిచూడగా టేబుల్, కుర్చీలు తొలగించి ఉండటం చూసి అవాక్కయారు. దీనిపై కళాశాల సిబ్బందితో ఆరా తీయగా ప్రిన్సిపాల్ తొలగించారని చెప్పారు. దీంతో నేలపై కూర్చుని తన విధులను నిర్వర్తించారని తెలిపారు. యూనివర్సిటీలలో ప్రొఫెసర్లకు కూడా ఇలాంటి అవమానాలు జరిగితే సామాన్య దళితుల పరిస్థితి ఏమిటని అని ప్రశ్నించారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్లకు, చట్టసభలుకు ఎన్నికైన దళిత ప్రజాప్రతినిధులకు అడుగడుగునా ఇలాంటి అవమానాలు జరగడం శోచనీయమన్నారు. దళితుల్ని అవమానించిన వారిని మరియు దాడులు చేసిన వారిపై సరైన కేసులు నమోదు చేసి శిక్షించకపోవడం వల్లే తరచు ఇలాంటి సంఘటనలు పునరావతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరవాలని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు తక్షణమే స్పందించాలని దళితులని అవమానించిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని అంతే కాకుండా వారికి శిక్షణ పడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## గోవిందరాయన పేట గ్రామం పై అధికారులు వివక్షత ఎందుకు

- తక్కువ జనాభా ...ఎక్కువ సమస్యలు గ్రామాలను సందర్శించలేని స్థితిలో అధికారులు
- సమస్యలు పరిష్కరించలేని స్థితిలో అధికారులు.
- నిధులున్నా నిరుపయోగమేనా.



శింగనమల, జూన్ 22 (అనంత ప్రభ)
శింగనమల మండలంలోని గోవిందరాయునిపేట గ్రామంపై అధికారులు వివక్షత ఎందుకు చూపుతున్నారో అర్థం కావడం లేదని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ గ్రామానికి తారు రోడ్డు వేయడానికి రహదారి అంతా కంకర తోలి తార వేయకుండా అలాగే వదిలేసారు.ఈమధ్య కాలంలో పలు మీడియాలలో, సోషల్ మీడియాలో అధ్వాన స్థితిలో గోవిందరాయునిపేట రోడ్డు అని వచ్చిన కనీసం అధికారులు పరిశీలించలేని స్థితిలో ఆఫీసులకే పరిమితం అవుతున్నారు.గడిచిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో గ్రామాల అభివృద్ధికి నిధులున్నాయి ఉపయోగించు కోవాలని ఓ అధికారి తెలియజేయడం జరిగింది.మరీ మా చిన్న గ్రామంలో అనేక సమస్యలున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో దాదాపు 100 కుటుంబాలు నివాసం వుండగా 250మంది జనాభా వున్నారు.
గ్రామంలోని వాటర్ ట్యాంకు పాచిపట్టి వుంది.తమ గ్రామంలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసే పరిస్థితి లేదు. వున్న నాలుగు సందుల రహదారిలో రెండు ముఖ్యమైన బజారులు కనీసం సీసీ రోడ్లకు నోచుకోలేదు.కరెంటు వుంటే కొన్ని ఇళ్లకు నీరు వస్తాయి చిన్న ట్యాంకుకు అసలు నీరు చేరడం లేదు. ప్రధాన రహదారిన నడవాలంటే నరకం చూడాల్సిన పరిస్థితి ఎర్పడుతుందని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గోవిందరాయనిపేట గ్రామ రహదారి సమస్యను తీర్చాలని అధికారుల దృష్టికి గ్రామస్థులు ఎన్నిమార్లు తీసుకెళ్ళిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు.కనీసం అధికారులు తమ గ్రామ గ్రామాన్ని పరిశీలించిన పాపాన పోలేదని పలువురు గ్రామస్థులు విమర్శిస్తున్నారు

## గుత్తి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి



అనంతపురం, జూన్ 22 (అనంత ప్రభ)
ఈ రోజు రాజమహేంద్రవరంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశాను.
ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలోని చారిత్రాత్మక గుత్తి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరుతూ మంత్రి గారికి వినతిపత్రం అందజేశాను.

గుత్తి కోటకు వైభవోపేతమైన చరిత్ర ఉంది. ఇది కేవలం ఆ ప్రాంతపు గర్వకారణమే కాకుండా, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత ఎదుగుదలకు నడిపించే ఒక గొప్ప సంపద.

ఈ అభ్యర్థనపై మంత్రి గారు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో గుత్తి కోటను స్వయంగా సందర్శించి, పీపీపీ మోడల్ (ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం), కేంద్ర లేదా రాష్ట్ర పర్యాటక శాఖల సహకారంతో ఈ కోటను అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రాయలసీమ చరిత్రను భావితరాలకు పరిచయం చేసే ఈ ప్రయత్నానికి మద్దతుగా, మంత్రివర్యులు కందుల దుర్గేష్ గారు చూపిన స్పందనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ మేరకు పర్యాటక శాఖకు సహకారం అందించేందుకు నా పూర్తి స్థాయి సహకారం అందిస్తానని తెలియజేయడం జరిగింది.

## విద్యాశాఖ ఉన్నతాధికారులు భారీగా అవినీతి పాల్పడడం దారుణం



అనంతపురం, జూన్ 22 (అనంత ప్రభ)
గత సంవత్సరంలో అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో ఖాళీగా ఉన్న సెక్టోరియల్ అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది గత జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి జీవోలు రూల్స్ పక్కన పెట్టి ఇష్టానుసారంగా నోటిఫికేషన్ జారీ చేసి డబ్బులు తీసుకుని కొంతమందిని సెలెక్ట్ చేయడం జరిగింది కానీ ప్రజా సంఘాలు ఆమె అవినీతిని ఎండగట్టి జరిగిన అవకతవకలు మీద భారీగా నిరసన తెలపడంతో పై అధికారులు ఈ నోటిఫికేషన్ ను రద్దు చేయడం జరిగింది కానీ ఒక సంవత్సరం తర్వాత ఆ నోటిఫికేషన్ ద్వారా ఇద్దరితో లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడి విద్యాశాఖలు ఉన్నతాధికారులు అడ్డంగా ఇద్దరు సెక్టార్ల అధికారులను సెలెక్ట్ చేసి నియమించడం ప్రభుత్వ విధానాలకు ప్రభుత్వ జీవో కు పూర్తి విరుద్ధం కేవలం డబ్బులును తీసుకుని అవినీతికి పాల్పడి విద్యాశాఖ అధికారులు రూల్స్ విరుద్ధంగా ఇద్దరు అపాయింట్మెంట్ చేయడం జరిగింది. కావున ఇంత అవినీతికి పాల్పడినటువంటి ఉద్యోగ శాఖ అధికారుల నిరంకుశ వైఖరిని ఖండిస్తూ వాళ్ళిద్దరి నియామకాలు రద్దుచేసి0 కొత్తగా నోటిఫికేషన్ వచ్చి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉద్యోగులకు అవకాశం కల్పించి సామాజిక న్యాయం చేయాలని రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు జీవి ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

## స్థల వివాదంలో అంతర్ రాష్ట్ర ఘరానా మోసగాడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు...



పుట్టపర్తి, జూన్ 22 (అనంత ప్రభ)
ఇటీవలే కొత్తచెరువులోని ధర్మవరం రహదారిలో స్థల వివాదంలో గొడవ జరిగిన సంఘటనలో ఇప్పటికే ఈ కేసులో 11 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసులో ప్రధాన ముద్దాయి మరియు ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన దాల్ మిల్ సూరి సోదరుడు మొరంశెట్టి పాండుఏపాండుని అరెస్ట్ చేసినట్లు %ఞ్రూ% విజయ కుమార్ తెలియజేసారు. ఆదివారం డిఎస్పి కార్యాలయంలో కొత్తచెరువు సిఐ మారుతి శంకర్ తో కలిసి డిఎస్పి గారు ఈ కేసు వివరాలను లీగల్ సమావేశంలో వెల్లడించారు.
పలు ఆర్థిక నేరాలకు పాల్పడుతూ వివిధ కేసులలో జైలు శిక్ష అనుభవించిన మొరంశెట్టి పాండు అలియాస్ పాండు పై వివిధ రాష్ట్రాలలో పాండు పై నమోదు అయినాయని డి ఎస్పి గారు తెలియజేసారు. ముద్దాయిని కర్ణాటక రాష్ట్రం లోని కొప్పల్ టౌన్ మరియు జిల్లా లో గల గంగావతి రోడ్ లో గల శాంతిప్రియ లాడ్జ్ బయట ఈ రోజు అరెస్ట్ చేయడం జరిగింది.

AP 4PG 23 06 2025 MONDAY qxp_Layout 1 23-06-2025 05:38 AM Page 2



## ఇప్పేరు లో షార్ట్ సర్క్యూట్ వల్ల చీనీ చెట్టు దగ్ధం



కూడేరు, జూన్ 22 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో దస్తగిరి అనే రైతు తనకున్నటువంటి మూడు ఎకరాల పొలంలో చీని పంటపై ఆధారపడి జీవిస్తున్నాడు. ఆదివారం రోజున నాగిరెడ్డిపల్లి (విద్యుత్ పీడర్) కు ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయి మంటల రావడం వల్ల పక్కనే ఉన్న దస్తగిరి పొలంలో 8 సంవత్సరాల గల దాదాపు 100 చీనీ మొక్కల తో పాటు డ్రిప్ వైర్లు, విద్యుత్ మోటార్ కాలిపోవడంతో దాదాపుగా 2 లక్షల రూపాయల దాకా నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన చెందారు. దీనిపై సంబంధిత అధికారులు చీనీ తోటను పరిశీలించి ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని, అలాగే చీనీ తోటకు ఆనుకొని ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ ను పక్కకు మార్చాలని రైతు దస్తగిరి ప్రభుత్వ అధికారులు కోరారు.

## నేటి నుంచి మహిళల సర్పంచులకు శిక్షణ



కూడేరు, జూన్ 22 (అనంత ప్రభ)
రాష్ట్ర గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్ఎస్ఏ) కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సోమవారం నుంచి మూడు రోజులు పాటు శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు సీఈవో తెలిపారు. స్థానిక పాలనలో మహిళా సాధికారత అనే అంశంపై డివిజనల్ స్థాయి శిక్షణ తరగతులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు డివిజన్లో శిక్షణ తరగతులు కొనసాగుతాయని ఆయన అన్నారు. అనంతపురం డివిజన్ కు సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ క్యాంపస్ లోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం డిపిఆర్సి లో గుంతకల్లు డివిజన్ వారికి గుత్తి మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణదుర్గం డివిజన్ వారికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు సీఈవో ఒక ప్రకటన వెల్లడించారు.

## ఆటో అదుపుతప్పి బోల్తా యువ తి మృతి



ఉరవకొండ, జూన్ 22 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం పెన్నహొబిలంవద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడి లావణ్య ( 19) అనే యువతి మృతి చెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరొక కొంతమందికి స్వల్ప గాయాలకు గురయ్యారు. కళ్యాణదుర్గం నుంచి పెన్నోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి వచ్చి తిరిగి వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బాధ్యతలు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పేదల పెన్నిధి... సీయం చంద్రబాబు సన్నిధి



ఉరవకొండ, జూన్ 22 (అనంత ప్రభ)
పేదల పాలిట పెన్నిధి సీఎం సహాయ నిధిని టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు పేర్కొన్నారు. నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 57మంది లబ్ధిదారులకు రూ. 54,41,722/లు విలువ చేసే చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.
ఆపదలు, కష్టాలు ఎదురైనప్పుడు మీ సొంత అన్నగా, అలాగా కుటుంబానికి పెద్ద కొడుకుగా ఆదుకుంటానని పయ్యావుల శ్రీనివాసులు అన్నారు.
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 57మందికి రూ 54,41,732 రూపాయలు (యాభై నాలుగు లక్షల నలభై ఒక్కవేల ఏడు వందల ముప్పై రెండు రూ-పాయలు) అందరికీ చెక్కులు మంజూరు చేయించినట్లు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




శింగనమల, జూన్ 22 (అనంత ప్రభ)
సింగనమల మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2002 2003 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కన్నుల పండుగ జరిగింది వారం వారంతా 22 సంవత్సరాల తర్వాత ఒకచోట చేరి ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అప్పటి మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకుని రోజంతా సంతోషంగా గడిపారు అప్పటి ఉపాధ్యాయులు చంద్రశేఖర్ లక్ష్మిరెడ్డి శర్మ బంగారప్ప దివాకర్ రెడ్డి ఆదినారాయణ రాంభూపాల్ రెడ్డి పూర్వ విద్యార్థులు ఘనంగా తస్కరించారు తాము చదువుకుంటున్న పాఠశాలకు పాఠశాల ఆవరణములో తమతో పాటు చదువుకున్న తోటి మిత్రులు కొందరు మృతి చెందడంతో వారికి నివాళులర్పించారు

## అప్పుల బాధతో కౌలు రైతు ఉరివేసుకొని ఆత్మహత్య



ఉరవకొండ, జూన్ 22 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం హావలిగి లో విషాదం..అప్పుల బాధతో రమేష్ (32) అనే కౌలు రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య, రూ.12 లక్షల అప్పులు వున్నట్లు పోలీసులకు పిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు..మృతుని బంధువులు తెలిపిన వివరాలిలా... విడపనకల్లు మండలంలోని హావళిగి గ్రామానికి చెందిన రమేశ్ (32) మూడేళ్లుగా ఆరు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని మిరప, జొన్న, వేరుసెనగ పంట సాగు చేస్తున్నాడు. వరుసగా పంటల దిగుబడి రాకపోవడంతో తీవ్ర నష్టాలు ఎదురయ్యాయి. ఈ క్రమంలో రూ.10 లక్షల అప్పులు అయ్యాయి. వాటిని తీర్చే మార్గం లేకపోవడంతో మనస్తాపానికి గురైన రమేశ్ శనివారం ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస-్తున్నారు. రమేష్ భార్య సావిత్రి, ఇద్దరు కొడుకులు ఉన్నారు

## షిరిడి సాయిబాబాఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు



ఉరవకొండ, జూన్ 22 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో వెలిసిన శిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల 23 నుంచి 30వ తేదీ వరకు ఆలయంలో సాయి సచ్చరితం పారాయణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తి బృందం తెలిపారు. సాయిబాబా భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకుని మొక్కుబడును తీసుకోవాలన్నారు.

## సిద్ధారెడ్డి మనుమరాలిని ఆశీర్వదించిన ధర్మతేజ



అనంతపురం, జూన్ 22 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం పెరుగుపాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సిద్ధారెడ్డి గారి ఆహ్వానం మేరకు జిల్లా కేంద్రంలోని హొటల్ మాసినేని గ్రాండ్ లో జరిగిన ఆయన మనుమరాలి హాఫ్ శారీ వేడుకకు హాజరై ఆశీర్వదించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు ఈ వివాహం నకు హాజరు కావడం జరిగింది.

## కౌలు రైతులు నూతన కమిటీ ఏర్పాటు




ఉరవకొండ, జూన్ 22 (అనంత ప్రభ)
నియోజకవర్గ పరిధిలోని కడవలకుంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. నియోజకవర్గం కౌలు రైతుల సంఘం కార్యదర్శి పెద్ద ముష్టోర్ వెంకటేశులు ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. కౌలు రైతు సంఘంఅధ్యక్షులు సురేంద్ర, ఉపాధ్యక్షులు నాగప్ప ,ప్రధాన కార్యదర్శి సురేష్ ,కమిటీ సభ్యులు రామాంజనేయులు, పార్వతి ,కౌలు రైతులు గ్రామం పెద్దలు పాల్గొన్నారు.

## గ్యాస్ మంటలువ్యాపించి వృద్ధురాలు మృతి



ఉరవకొండ, జూన్ 22 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలోని షిరిడి సాయిబాబా నగరంలో నివాసముంటున్న నారాయణమ్మ అనే వృద్ధురాలు గ్యాస్ సిలిండర్ వ్యాపించి చీరకు మంటలు వ్యాపించడంతో మృతి చెందారు. గాయపడిన వృద్ధురాలు ఉరవకొండ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్ణాటక ప్రాంతమైన బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలోని మృతి చెందారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.







## వీటిని రాస్తే దోమలు కుట్టవట..



**లైట్ కలర్ డ్రెస్సెస్..**

మీరు గమనించారా.. డార్క్ కలర్స్ డ్రెస్సెస్ వేసుకుంటే దోమలు ఎక్కువ కుడతాయి. అలా కాకుండా ఉండేందుకు లైట్ కలర్ బట్టలు వేసుకోవాలి.

**నిండుగా బట్టలు వేసుకోవడం..**

చర్మం కనిపించేలా బట్టలు వేసుకుంటే దోమలు కుడతాయి. అందుకే నిండుగా కవర్ అయ్యేలా బట్టలు వేసుకోండి. దీని వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

**గాలి వీచే చోట్ల ఉండడం..**

గాలికి దోమలు చాలా వరకూ ఉండవు. కాబట్టి, మీరు గాలి ఎక్కువగా ఉండే స్థలంలో ఉండండి. దీంతో దోమలు మిమ్మల్ని ఎక్కువగా కుట్టవు. మీ చుట్టు కూడా ఉండవు.

ఇంటి చుట్టు పక్కల ఉండే చెత్తని క్లీన్ చేయాలి. గడ్డిని తీసేయాలి. ఇందులోనే ఎక్కువగా దోమలు ఉంటాయి. వీటిని క్లీన్ చేయడం వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



దోశె, ఇడ్లీ, వడ...ఇవే బ్రేక్ ఫాస్ట్‌లు తిని తిని బోరు కొట్టిందా? అయితే ఇలా పెసర, సొరకాయ దోశెలు వేసుకుని తినండి. కొబ్బరి చట్నీతో ఈ దోశెను తింటే రుచి మామూలుగా ఉండదు. ఆరోగ్యానికి పెసర్లు, సొరకాయ... రెండూ మేలే చేస్తుంది. కాబట్టి వీటిని తినడం వల్ల అంతా ఆరోగ్యమే.

కావాల్సిన పదార్థాలు
పెసర పప్పు - ఒక కప్పు
సొరకాయ ముక్కలు - ఒక కప్పు
బియ్యప్పిండి - ఒక స్పూను
అల్లం ముక్క - చిన్నది
పచ్చిమిర్చి - రెండు
కొత్తిమీర - ఒక కట్ట
నూనె - రెండు టేబుల్ స్పూన్లు
ఉప్పు - రుచికి సరిపడా

తయారీ ఇలా
1. పెసర పప్పు ముందు రోజు రాత్రే నానబెట్టుకోవాలి.
2. ఉదయం మిక్సీలో పెసరపప్పు, అల్లం, పచ్చిమిర్చి వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
3. ఆ మిశ్రమం మరీ జారుగా కాకుండా గట్టిగా రుబ్బుకోవాలి.
4. సొరకాయ ముక్కలను కూడా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
5. ఆ సొరకాయ పిండిని పెసరపప్పు మిశ్రమంలో కలుపుకోవాలి.
6. అందులో కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, ఉప్పు కలుపుకోవాలి.
7. పిండి మరీ గట్టిగా ఉండే కాస్త నీళ్లు కలుపుకోవచ్చు.
8. స్టవ్ పై పెనం పెట్టి నూనె వేసుకోవాలి. పిండిని దోశెలా వేసుకోవాలి.
9. రెండు వైపులా కాల్చుకుని కొబ్బరి చట్నీతో తింటే ఆ టేస్టే వేరు.

పెసరపప్పు తినడం వల్ల బరువు పెరగరు. కాబట్టి పెసరట్టును తరచూ చేసుకుని తింటే మంచిది. పెసరట్టు తినడం వల్ల త్వరగా పొట్ట నిండిన ఫీలింగ్ వస్తుంది. తద్వారా ఎక్కువ తినకుండా కంట్రోల్ చేసుకోవచ్చు. పెసరపప్పులో పొటాషియం, ఐరన్ అధికంగా ఉంటాయి. అందువల్ల రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. అంతే కాదు పెసర్లు అధిక రక్తపోటు బారిన పడకుండా కాపాడతాయి. కండరాల తిమ్మిరి, నొప్పులను తగ్గించడంలో ఇవి ముందుంటాయి. వీటిలో మెగ్నీషియం, రాగి, ఫోలేట్, ఫైబర్, విటమిన్ బి6 వంటి ఆవశ్యక పోషకాలు ఉంటాయి.

సొరకాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాల్షియం, విటమిన్ సి, ఫాస్పరస్, బి కాంప్లెక్స్ అధికంగా ఉంటుంది. సొరకాయ తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి సొరకాయ దోశె వేసవిలో తినడం వల్ల శరీరానికి చల్లదనం వస్తుంది. సొరకాయల్లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆయుర్వేదం చెప్పిన ప్రకారం సొరకాయ, పెరుగు కలిపి తింటే ఎంతో ఆరోగ్యం. సొరకాయ తినడం వల్ల శరీరానికి అందే కేలరీలు చాలా తక్కువ. కాబట్టి బరువు పెరుగుతామన్న భయం అవసరం లేదు. మూత్రాశయ ఇన్ఫెక్షన్ సమస్య ఉన్న వారికి సొరకాయ చాలా మేలు చేస్తుంది. ఇది తినడం వల్ల దాహాన్ని తగ్గిస్తుంది.